సూర్య దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 6 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

# ఆలపాటి విజయం తథ్యం: మంత్రి గొట్టిపాటి



సూర్యప్రతినిధి, ఒంగోలు

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయం తథ్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన కూటమి నాయకుల సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఈ సమావేశానికి హాజరయ్యారు. కూటమి ముఖ్య నేతలతో భేటీ అయిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై స్థానిక నాయకులతో చర్చించారు. నాయకులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తే ఎమ్మెల్సీ

మిగతా 3లో

# ఆరు నెలల్లో ఒంగోలు రూపురేఖలు మారుస్తా

- త్వరలో అన్ని డివిజన్లలో పర్యటిస్తా
- నగరాభివృద్ధి, సుందరీకరణ నా ప్రధాన లక్ష్యం
- ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత
- దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం
- పగటిపూటే మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు
- ఓఎంసీకి రూ.18 కోట్లు బకాయిలు, వెంటనే అద్దెదారులు చెల్లించాలి
- కౌన్సిల్‌లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వెల్లడి
- అజెండాలో 29 అంశాలు, అభివృద్ధి పనులకు ఆమోదం, మూడు అంశాలు వాయిదా
- పేర్నమిట్ట చెరువును మరో సమ్మర్ స్టోరేజ్ చేయాలి: ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే ఆరు నెలల్లో ఒంగోలు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. మేయర్ గంగాడ సుజాత అనివార్య కారణాల వలన కౌన్సిల్‌కు రాలేకపోవడంతో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి) మేయర్ బాధ్యతలను చేపట్టిన కౌన్సిల్‌ను నడిపించారు. 29 అంశాలను అజెండాలో పొందుపరిచి కౌన్సిల్‌లో ప్రవేశపెట్టారు. ఎజెండాలోని షాదీఖానా భవనం లీజు, పేర్నమిట్టపై ఉన్న ఆంధ్రకేసరి యూనివర్శిటికి సంబంధించిన స్థలం, ముస్లింలకు సంబంధించిన శ్మశాన వాటిక కేటాయింపు అంశాలను కౌన్సిల్‌లో వాయిదా వేశారు. మిగిలిన అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ముస్లింకు సంబంధించిన స్మశాన వాటిక, షాదీఖానా అంశాలు వాయిదా వేసే క్రమంలో వైసిపి కార్పొరేటర్లు తమ వాదనలు వినాలని పట్టుపట్టారు. వాయిదా వేసిన అంశాల గురించి ప్రస్తావన అవసరం లేదని చెప్పడంలో విపక్ష వైసిపి కార్పొటర్లు కౌన్సిల్‌ను వాకౌట్ చేశారు. దీంతో కౌన్సిల్ సజావుగా సాగింది. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు నగరం అభివృద్ధే లక్ష్యంగా

మిగతా 3లో

# నీటి వనరుల సంరక్షణ మన బాధ్యత

- నీటి సంరక్షణతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం
- పశ్చిమ ప్రాంతానికి వాటర్ షెడ్ పథకం వరం
- జంగాలపల్లిలో పథకాల అవగాహన సభలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా
- ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి







పిసిపల్లి, మేజర్‌న్యూస్ : నీటి సంరక్షణతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, నీటి వనరులను కాపాడుకోవటం మన అందరి బాధ్యత అని చెప్పారు. ఈ దిశగా వాటర్ షెడ్ పథకం కింద డ్వామా ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు పెదచెర్లోపల్లి మండలం మురగమ్మి పంచాయతీలోని జంగాలపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన అవగాహన యాత్రలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ డైరెక్టర్ షణ్ముఖ్, స్థానిక శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, వాటర్ షెడ్ డిప్యూటీ కమిషనర్ సాగర్ కుమార్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసెఫ్ కుమార్, తదితరుల కూడా పాల్గొన్నారు. ముందుగా ఢిల్లీ నుంచి ఈ పథకం వినియోగాలపై కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన ప్రసంగాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు వీక్షించారు. అనంతరం

మిగతా 8లో



# ఒక్కరోజు మేయర్

డిప్యూటీ మేయర్ సూర్యనారాయణకు దక్కిన అవకాశం

డిప్యూటీ మేయర్ హోదాలో మేయర్ సీటులో బుజ్జి

హుందాగా, సజావుగా సాగిన కౌన్సిల్, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ అభినందనలు

8లో...

# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

## నోడల్ అధికారులతో సమీక్షలో కలెక్టర్ జె.వెంకటమురళి





బాపట్ల, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం లోని సమావేశం హాలులో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యల గురించి నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్లలో ఎమ్మెల్సీ ఎన్నికలు 12 మండలాల్లో జరుగుతాయని ఆయన చెప్పారు. ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని చెప్పారు. బాపట్ల జిల్లాకు సంబంధించి 12 మండలాల్లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని అని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల పరిధిలోని 12 మండలాల్లో మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో ఉంటుందని తెలియ జేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పగడ్బందీగా అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేటాయించిన నోడల్ ఆఫీసర్లు వారికి అప్పజెప్పిన బాధ్యతలను పారదర్శకంగా అమలు చేయాలని బాపట్ల జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే 12 మండలాలలో 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు 24440 మంది గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కును వినియోగించనున్నారని చెప్పారు. వీరిలో పురుషులు 15292 మంది, మహిళలు 9150 మంది థర్డ్ జెండర్ ఐదుగురు ఉన్నారని తెలియ జేశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా మౌలిక సౌకర్యాలు కల్పించాలని

మిగతా 3లో

# డివార్మింగ్ డేపై ఆరోగ్యశాఖతో సమీక్ష సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో 18 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అల్బండాజోల్ తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశం హల్ లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చేపట్టవలసిన చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 10వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో పిల్లలకు నులిపురుగుల మందులను పంపిణీ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 10వ తేదీన విద్యార్థులు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఖాజీపాలెం గ్రామంలో శ్రీ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్ ఏ.విజయ రత్నం మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో పర్సనల్ డెవలప్మెంట్, ఎగ్జామ్స్ గురించి తెలియజేశారు. ఉన్నత స్థాయిలో ఎదగాలంటే మనం అనుకున్న గోల్ చేరాలని విజయ రత్నం అన్నారు. శ్రీ భారతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంగలకుదురు నాగరాజు విద్యార్థులకు పలు అంశాల మీద వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ భూపతి రాజు, కెవిఆర్, ఎం కె ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, జూనియర్ కాలేజ్ డి.స్ రాజు, శ్రీ భారతి ట్రస్ట్ చైర్మన్ ఏ.నాగరాజు, డైరెక్టర్ గోపికృష్ణ, ప్రభు, రాజా, ప్రసన్న కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం షాపు కేటాయింపు పొడిగింపు



నగరం, మేజర్‌న్యూస్: కల్లుగీత కులాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించినందున స్థానిక మండల పరిధిలోని గౌడ్ కులస్తులకు ఒక షాపు కేటాయించారని, అర్హులైన జిల్లాకు చెందిన గౌడ్ కులస్తులు టెండరు వేసేందుకు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినందున ఆన్‌లైన్ లేక ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసికోవాలని స్థానిక పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగావున్న గౌడ్ కులస్తులు ఆన్‌లైన్‌లో హెచ్‌టిటిపిఎస్://హెచ్‌పి ఎఫ్ఎస్‌పిఆర్‌ఓజె ఇసిటిడాట్‌కాంలో గాని, ఆఫ్‌లైన్‌లో స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయంలోగాని దరఖాస్తు చేసికోవాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ రూ.2 లక్షలు వుందని, లైసెన్స్ ఫీజు క్రింద 2024-2025 సంవత్సరానికి రూ.21, 66,667లు, 2025-2026 సంవత్సరానికి రూ.35 లక్షల 75 వేలుగా వుందన్నారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కాంపౌండ్‌లోని పిజిఆర్ హాలులో లాటరీ ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు నమోదు చేసికోవాలంటూ ఏమైనా సందేహాలుంటే 94409 02477, 9490455599లలో సంప్రదించాలని కోరారు.

## కోళ్ల పెంపకం రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి: డాక్టర్ నాంచారయ్య



రేపల్లే, మేజర్‌న్యూస్: కోళ్లకు అంతు చిక్కని వైరస్ సోకుతుందని కోళ్ల పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నాంచారయ్య సూచించారు. సాయంత్రానికి ఆరోగ్యంగా కనిపించే కోళ్లు ఉదయానికి చనిపోతున్నాయని తెలిపారు. అలా పశ్చిమ గోదావరి జిల్లాలో వేల సంఖ్యలో కోళ్ళు చనిపోతున్నాయని తెలిపారు. వైరస్ నిర్ధారణ నిమిత్తం లాబ్ కు నమూనాలు పంపారని తెలిపారు. చనిపోయిన వాటిని కాల్చివేయడం లేదా మూడు అడుగుల లోతు గుంట తీసి పూడ్చిపెట్టాలని సూచించారు.

## పొలం రికార్డులు పరిశీలన



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి పంచాయతీ పరిధిలోని టంగుటూరు రోడ్డు గల హెరిటేజ్ పాల కేంద్రం ప్రక్కన ఉన్నటువంటి పొలం కన్వర్షన్ కొరకు కొండేపి గ్రామానికి చెందిన బూధవాటి సోమయ్య దరఖాస్తు చేసుకోగా బుధవారం ఒంగోలు ఆర్డీవో ప్రసన్న లక్ష్మి పొలం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అనుమతులు లేకుండా వెంచర్లు వేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మండల సర్వేర్ రాజు, విఆర్వో సుశీల పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు భూమి హక్కు త్వరగా కల్పించండి: తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో మాజీ సైనికులకు కేటాయించిన భూములకు పది సంవత్సరాలు దాటితే ఎన్ఓసి ఇవ్వాలని స్పష్టమైన ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కొన్ని జిల్లాలలో అధికారులు వాటిని పాటించకుండా, మాజీ సైనికులను, మాజీ సైనికుల కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వన్ స్టేట్ వన్ అసోసియేషన్ యొ క్క రాష్ట్ర స్థాయి క్రియాశీలక నాయకులు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యు లు తాండ్ర సాంబశివరావు అన్నారు. మాజీ సైనికులకు కేటా యించిన భూములకు సమయానుకూలంగా ఎన్ ఓ సి పట్టాలు ఇవ్వనందున భూ కబ్జా దారులు ఆక్రమించుకొని మాజీ సైనికులను బెదిరించే కేసులు కూడా తమ దృష్టికి వస్తున్నట్లు తెలియ జేశారు. ప్రస్తుతం మాజీ సైనికులకు సంబంధించిన భూములపై వందల సంఖ్యలో కేసులు నమోదు అయ్యాయని, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలియజేశారు.

# పంతంగి జ్యోతయ్య సేవలు మరిచిపోలేనివి: మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: సంఘ సేవకులు పంతంగి పెదజ్యోతయ్య సేవలు మరిచిపోలేనివని రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈనెల 3వ తేదీ బెంగళూరులో కన్నుమూసిన పెదజ్యోతయ్య మృతదేహాన్ని మంగళవారం రాత్రి అద్దంకిలోని ఆయన స్వగృహానికి చేర్చారు. బుదవారం ఉదయం 11 గంటల సమయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుమారుడు ధనుంజయరావును వివరాలు అడిగితెలుసుకున్నారు. రెండు దశాబ్దాల పాటు ఆయన సేవలు అద్దంకి ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. ఉదయం స్మశానం శుభ్రంచేయడం, మొక్కలకు నీరు పెట్టడం, గుంతలు పూడ్చడం, బ్యాంక్ పనుల కోసం వచ్చిన వారికి సేవలు, వివిధ కార్యక్రమాల్లో మిగిలి పోయిన ఆహారపదార్థాలను సేకరించి పేదల ఆకలి తీర్చడం, వస్త్రాలు సేకరించి పేదలకు పంచడం వంటి విన్నూత్నమైన సేవలు చేసిన పెదజ్యోతయ్యను అద్దంకి ప్రజలు మరిచిపోలేరన్నారు. మంత్రి వెంట తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల సవరణను ఉపసంహరించుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నరేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్లో, తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిసి కేశవరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం సవరణలు చేపట్టడం దుర్మార్గమని విమర్శించారు. ఈ చట్టాల వలన కార్మికులు తమ హక్కులను కోల్పోవాల్సి వస్తుందని హక్కుల సాధనకు పోరాటం చేసే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు. వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం అందజయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ బషీర, ప్రసన్న, శాంతకుమారి, యు.పిచ్చయ్య, ఏడుకొండలు, సిహెచ్ ప్రసాద్, చార్లెస్, మార్క్, బుర్రయ్య, వెంకటేశ్వర్లు, చెన్నారావు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య పురస్కారాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య కలిగిన 11 మందికి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమానికి రొటేరియన్ అన్నంగి సుబ్బారావు, వారి మనుమడు అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక తోడ్పాటు అందించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజం లో అన్ని వృత్తులు సమానమని,అన్ని వృత్తులవారు పరస్పర సహకారంతో ఒకరికొకరు గౌరవించుకొని కృషి చేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య ), జ్యోతిచంద్రమౌళి, డాక్టర్ దేవపాలన, పువ్వాడ రామకోటే శ్వరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, అన్నంగి సుబ్బా రావు, ఊటుకూరు రామకోటేశ్వరావు, సంకా సుబ్రహ్మణ్యం (బాబు ), కాకర్ల వెంకటేశ్వర్లు, మన్నం త్రిమూర్తులు, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి, తపాలా పెన్షనర్స్ పేరయ్య, రంగారావు, రాఘవరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**వృత్తి నైపుణ్య పురస్కారం పొందిన వారు**

వీరేపల్లి వెంకటేశ్వర్లు, (నాయి బ్రాహ్మణ), బత్తుల ఆంజనేయులు (ఆర్టిస్ట్ ), వెంకటేశ్వరావు (టైలర్ ), సుందరరావు (చర్మకార), కొలకలూరి నాగేశ్వరావు (స్వర్ణ కార ), పోలంరాజు మారుతీ ( ఎలక్ట్రీషియన్ ), కోటేశ్వరరావు ( చిరు వ్యాపారి ), శివన్నారాయణ (రైతు ), చెన్నుపల్లి అంజిబాబు (రజక ), బడే సాహెబ్ (మేకప్ ఆర్టిస్ట్), అంబలగిరి వెంకటరావు (కమ్మరి ) లను నూతన వస్త్రాలు, శాలువా, జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన గాయత్రి




నగరం, మేజర్‌న్యూస్ : 38వ జాతీయ క్రీడల్లో భాగంగా ఈ సంవత్సరం జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో నిర్వహిస్తున్న పోటీల్లో స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ద్వితీయ బిసిఏ విద్యార్థి నాగిడి గాయత్రి ఉత్తమ ప్రతిభ కనపర్చి గోల్డ్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయిలో కళాశాలకు గుర్తింపు తేవటం సంతోషంగా వుందంటూ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వి వి వెంకటేశ్వరరావు, సూపరిం టెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, పిడివి. సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు గాయత్రిని అభినందించారు.

## అన్నా రాంబాబును కలిసిన వెంకటనారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జవహర్ నగర్ కాలనీ నందు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గం వైసీపీ పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడిగా నియమించినందున గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జి అన్నా వెంకట రాంబాబుని తమ్మినేని వెంకట నారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాపన్ రెడ్డి, ఎంపీపీ బండి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ శ్రీని వాసులు రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడి పొందాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అక్కయ్య పాలెం, కొత్తపేట-2 రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఐ.కాశీ విశ్వనాథ్ మాట్లాడుతు ఆధార్ కార్డ్ తరహాలో ప్రతి రైతుకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసి వారికి ఫార్మర్ యూనిక్ ఐడి రిజిస్ట్రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్డు ద్వార అన్నీ వ్యవసాయ పథకాలను రైతుకు అందజేయడానికి అవకాశం ఉంటుందని తెలియచేశారు. కాబట్టి ప్రతి రైతు విధిగా వారి సంబంధిత రైతు ఆధార్, భూమి పాస్‌బుక్, రేషన్ కార్డు వివరాలు రైతు సేవాకేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకి అందించి ఈ ఫార్మర్ యూనిక్ ఐడి రిజిస్ట్రేషన్ కార్డు పొందాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్స్ శివనాగ బాబు, జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## భైరవకోనలో ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఏర్పాటు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు ఇబ్బందులు లేకుండా భోజన వసతి కల్పించడానికి ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఏర్పాటు చేస్తున్నట్లు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆర్యవైశ్య అన్నదాన సత్రం నిర్మాణం కొరకు కేటాయించిన ప్రదేశంలో బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ భైరవకోనకు కార్తీకమాసం మహాశివరాత్రి పర్వదినాలు అదేవిధంగా ఇతర సమయాల్లో భైరవకోన సందర్శనకు వచ్చు ఆర్యవైశ్య కుటుంబాలు భక్తులకు భోజన సదుపాయం కల్పించడానికి అన్నదాన సత్రం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంధి హేమసుందరం, గుబ్బా పూర్ణ, సోమిశెట్టి సుబ్బారావు, సాధు వెంకటేశ్వర్లు, జె.రాజారావు, ప్రసాద్, మోహనరావు, శేఖర్, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉభయ దేవాలయాలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యుగాల నాటి శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయాలను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఏఆర్ దామోదర్ బుధవారం ఉభయ దేవాలయాల్లో పూజలు చేసుకుని దర్శించుకున్నారు. ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు విశ్వం స్వామి పాలంక ప్రసాద్ శర్మ లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈఓ రజనీకుమారి ఎస్పీ దామోదర్‌కు ఆలయ మర్యాదలతో శేష వస్త్రాలను సమర్పించారు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించండి: సిఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని దర్శి సిఐ వై.రామారావు, ఎస్సై వై.నాగరాజును ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆటోలు, బొలోరా వాహనాలలో అధిక కూలీలతో వెళ్లే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రమాదాలు జరగకుండా నివారించడానికి అధిక లోడుతో వెళుతున్న ఆహనాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వై.నాగరాజు, ఏఎస్ఐలు వెంకటేశ్వర్ రెడ్డి, హనుమంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి** రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి.జి గంగాధర్ గౌడ్, జిల్లా అదనపు ఎస్.పి విటలేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవిన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలల్లో ఒంగోలు రూపురేఖలు మారుస్తా

**మొదటి పేజీ తరువాయి** ముందుకు సాగుతున్నామన్నారు. ప్రత్యేక ప్రణాళికతో ఒంగోలు నగర రూపురేఖలను మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. ప్రధానంగా ఒంగోలులో నగరంలో మెరుగైన పారిశుద్ధ్యం, డ్రైన్లు పునరుద్ధరణ, తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు, నగర సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడేలా ప్రత్యేక సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. మెయిన్ రోడ్లు, పక్క ప్రాంతాల్లోనే కాకుండా డివిజన్లు, కాలనీల్లో కూడా ఎక్కడా చెత్తా చెదారం లేకుండా చూడాలి. అదే విధంగా నగర సుందరీకరణ భాగంలో రాత్రి సమయంలో లైటింగ్, అవి పాడుకాకుండా పర్యవేక్షించే వ్యక్తులు నిత్యం అందుబాటులో ఉండాలి. అదే విధంగా వేసవి రానున్న క్రమంలో ఒంగోలులో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో త్రాగు నీటి సరఫరాకు నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేశారు. ఫోన్ చేసినా వెంటనే నీటి ట్రాక్టర్ వచ్చేలా పర్యవేక్షించే సిబ్బందిని ఉంచినట్లు తెలిపారు. నీటి సరఫరా కూడా ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల లోపు వదిలేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒంగోలు నగరంలో ఉన్న అన్నీ పార్కులు అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ సముదాలకు సంబంధించిన షాపు రెంట్లు నెలల తరబడి కట్టలేదన్నారు. అలాంటి వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. సుమారు రూ.18 కోట్లపైగా బకాయిలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆ బకాయిలు మొత్తం బాధ్యతగా కట్టాలని, అలా చేయడం వలన ఒంగోలు నగరాని ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చునని తెలిపారు. కొత్త కూరగాయల మార్కెట్‌లో ఉన్న వ్యాపారుల పరిస్థితి కూడా అలాంటిదే. షాపులను వదిలేసి ఆరుబయట వ్యాపారాలు చేసుకుంటున్నారు. అలా కాకుండా వారి షాపుల్లోకి పంపించివేశామని తెలిపారు. వారితో కూడా కలిసి మాట్లాడుతామని, వారి సమస్యలను కూడా పరిష్కారానికి చొరవ చూపుతామని పేర్కొన్నారు. విపక్షాలు తెలియకుండా మాట్లాడటం సరికాదు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఒంగోలుకు ఈ గతి పట్టిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో ఒంగోలు నగరాన్ని సుందరంగా అభివృద్ధి చేస్తామని దామచర్ల వివరించారు.

## పేర్నమిట్ట చెరువును మరో సమ్మర్ స్టోరేజ్ చేయాలి: ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్

సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ పేర్నమిట్టలో ఉన్న చెరువును మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలా చేయడం వలన ఒంగోలు నగరానికి తాగునీటికి ఇబ్బంది ఉండదని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నగరంలో పారిశుద్ధ్యం మెరుగపడేలా చర్యలు చేపట్టాలి. సమ్మర్ దృష్ట్యా తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి. అందరి సహకారంతోనే ఒంగోలు నగరం అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అనంతరం కౌన్సిల్ ముగిసింది. ఈ కౌన్సిల్‌లో కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ మాధవరావు, కమిషనర్ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్‌కమిషనర్, ఎంఈ, అన్నివిధాలా అధికారసిబ్బంది పాల్గొన్నారు.

## ఆలపాటి విజయం తథ్యం: మంత్రి గొట్టిపాటి



**మొదటి పేజీ తరువాయి** ఎన్నికల్లో మరోసారి తెలుగుదేశం జెండా ఎగరవేయవచ్చని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అబ్జర్వర్లు, పార్టీ క్యాడర్ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని చెప్పారు. ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. సుమారు వెయ్యి కోట్లు ఖర్చుపెట్టి గుంతల రోడ్లకు మరమ్మత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లే బాధ్యత మనందరి మీద ఉందని చెప్పారు. వైసిపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

## ఈ-పంట నమోదు చేసుకోవాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రైతులు సాగుచేసిన ప్రతి పంటను ఈ-పంట నమోదు చేసుకోవాలని వ్యవ సాయాధికారి పి.వెంకట్రావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్పు గుండూరులో వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పదకాలు అందాలంటే ఈ పంట నమోదు తప్పని సరి అన్నారు. జూన్, జులై నుండి అన్నదాత సుఖీభవ క్రింద రూ.20 వేలు అందచేయడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు స్రవంతి, సోని, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఖోఖో క్రీడాకారుడుకి శెగ్గం అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత ప్రపంచ ఖోఖో జట్టు క్రీడాకారుడు పోతిరెడ్డి శివారెడ్డిని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శెగ్గం మాట్లాడుతూ మారుమూల ఈదర గ్రామం ముండ్లమూరు మండలం దర్శి జన్మించారు. ఈ గ్రామానికి ప్రపంచఖ్యాతి అందేలా ప్రపంచ ఖోఖో కప్పు గెలవడంతో పాటు గేమ్ ఛేంజర్ అవార్డుకు ఎంపిక కావడం ఎంతో హర్షణీయం అన్నారు. జిల్లావాసి కావడం మనకెందో గర్వకారణం అని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారుని తల్లిదండ్రులు గురవారెడ్డి, కోటేశ్వరమ్మలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, దర్శి అసెంబ్లీ కన్వీనర్ మాడపాల శ్రీనివాసరావు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాసరావు, అనీల్, ముండ్లమూరు బిజేపి మండల అధ్యక్షులు ఎం. వెంకట శేషయ్య, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి

### – ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించి ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. స్థానిక సత్యనారాయణపురంలో నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని కోరుతూ సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలతో ప్రజలు పౌష్టికాహారానికి దూరం అవుతున్నారని అన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం అందుబాటులో లేక మహిళలు 57శాతానికి పైగా రక్తహీనతతో బాధపడుతున్నారని అన్నారు. కుటుంబాలకు వస్తున్న ఆదాయాలకు మించి, ఆహారానికి ఖర్చులు పెరుగుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల జీవన ప్రమాణాలను పట్టించుకునే స్థితిలో లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో ధరల్లో నియంత్రణకు నిధిని కేటాయించి ఆహార భద్రత చట్టాన్ని కాపాడాలని, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, ఐద్వా నాయకురాలు కె. రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సీనియర్ నాయకురాలు వై. ఆంజనీ దేవి ఐద్వా నాయకులు జి. కళ్యాణి, ఎస్. ఇంద్రజ్యోతి, డి శ్రీదేవి, ఎం అన్నపూర్ణమ్మ, కే. ఈశ్వరమ్మ, డి. శ్రీదేవి, కె. కోటేశ్వరమ్మ ,కె.పద్మ, బి.ఉష, యన్.హరిణి, ఎం. తులసి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆఖీఫా అన్నప్రాసన వేడుకలు



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రం 63లో బుధవారం షేక్ అహ్మద్ బాషా, షేక్.కరిష్మా దంపతుల కుమార్తె షేక్ ఆఖీఫా అన్నప్రాసన వేడుకలు అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని అన్నప్రాసనకు ముస్తాబు చేయగా, పలువురు తల్లులు, పిల్లలు హాజరు కాగా, రకరకాల వస్తువులు ఏర్పాటు చేయగా చిన్నారి ఆఖీఫా పుస్తకాలు, పూలు పట్టుకోవడం విశేషం. అనంతరం అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి చిన్నారి ఆఖీఫాకు పాయసం ముట్టించి అన్నప్రాసన చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు చిన్నారి ఆఖీఫాను ఆశీర్వదించారు. తదుపరి పిల్లలకు అంగన్వాడీ ఆయా షేక్.ఖైరూన్ టీ, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.




## సాంకేతిక, పారిశ్రామికతపై విద్యార్థులకు అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:పియంశ్రీ పాఠశాలగా సి.ఎస్.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఓకేషనల్ ఎడ్యుకేషన్ భాగంగా సాంకేతిక పారిశ్రామికతపై అవగాహన కల్పించారు. బుధవారం కనిగిరి సమీపంలోని ఏబిఆర్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజి అదేవిధంగా కనిగిరిలోని పారిశ్రామిక శిక్షణ సంస్థను సందర్శించారు.ఏబీఆర్ కాలేజిలో సాంకేతిక విధానం పారిశ్రామిక శిక్షణాసంస్థలో వివిధ విభాగాలకు చెందిన పారిశ్రామిక యంత్రాలు పరిక రాలు పనితీరు ఉపయోగం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమంలో మాదాల సాంబశివరావు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు కార్యదర్శి మాదాల సాంబశివరావు తండ్రి కీర్తిశేషులు మాదాల సుబ్బయ్య 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి చెరుకూరి నాగేశ్వరరావు కాజా హుస్సేన్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## మహాప్రస్థానం అభివృద్ధికి ఆర్థికసహాయం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో గల హిందూ స్మశాన అభివృద్ధికి అడిగిన వెంటనే పెరుమాళ్ళ బాలమోహన్ రావు రూ.61127లు సహాయాన్ని అందించారాని హిందూ స్మశానంను అభివృద్ధి చేస్తున్న కశెట్టి జగన్ బాబు తెలిపారు. వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తర్లుపాడులో పుట్టి పెరిగి నంద్యాల పట్టణంలో సెటిల్ అయిన పెరుమాళ్ళ బాలమోహన రావు ఊరిపై మమకారంతో పలు అభివృద్ధి పనులకు సహకరిస్తూ తన ఉదార స్వభావాన్నీ చూపుతూ గ్రామంలో ఉన్న ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

## ఒంగోలు ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా మన్నం ప్రమోద్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ఫుడ్ ఇన్స్పెక్టర్ గా మన్నం ప్రమోద్ కుమార్ నియమితులయ్యారు. మార్కాపురం నియోజకవర్గం పొదిలి మండలంలో ఎఫ్ఐగా బాధ్యతలు చేపడుతున్న ఆయనను ఒంగోలు బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వి.శ్రీనివాసరావును పొదిలి బదిలీ చేశారు. బదిలీపై ఒంగోలు వచ్చిన మనం ప్రమోద్ కుమార్ ఎఫ్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# నేరాలను నియంత్రించాలి: ఎస్పీ





కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్‌ని బుధవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ తనిఖీ చేశారు. ఈయన గత నాలుగు రోజులుగా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లను విస్తృతంగా తనిఖీ చేశారు. బుధవారం త్రిపురాంతకం, కురిచేడు, దొనకొండ పోలీసు స్టేషన్‌లతో పాటు త్రిపురాంతకం సర్కిల్ ఆఫీస్‌లను తనిఖీచేశారు. పోలీసు స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి కీలక కేసులు దృష్టి సారించారు. అనంతరం పోలీసు వారితో మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణకు కృషి చెయ్యాలి అన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వద్ధులపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి పోలీస్ సిబ్బందిని కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేస్తూనే ట్రాఫిక్ రూల్స్ పాటించనివారిపై చర్యలు తీసుకోవాలనీ ఎస్ఐలకు సూచనలు ఇచ్చారు. త్రిపురాంతకం, కురిచేడు, దొనకొండ పోలీసు స్టేషన్‌లు, త్రిపురాంతకం సర్కిల్ ఆఫీస్‌లను బుధవారం తనిఖీ చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ గది పరిశీలించి, పాత పోలీస్ క్వార్టర్స్, పోలీస్ శాఖకు సంబంధించిన స్థలాలు, పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను క్షుణంగా తనిఖీ చేసినారు. పోలీసు స్టేషన్‌ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇలానే కొనసాగించాలన్నారు. అక్కడ ఏటువంటి పరిస్థితులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళలు పిల్లలు సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్‌శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. ముందుగా త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ పార్వతీ త్రిపురాంబ సమేత శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారు, శ్రీమత్ బాల త్రిపుర సుందరీ దేవి అమ్మవార్ల దేవస్థానములను జిల్లా ఎస్పీ ముందుగా సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న శివరాత్రి పండగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, త్రిపురాంతకం సిఐ అస్సాన్, త్రిపురాంతకం ఎస్సై శివబసవరాజు, కురిచేడు ఎస్సై శివ, సిబ్బంది ఉన్నారు.



## ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

### బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసిన నాయకులు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: రైతు, కార్మికులకు ప్రయోజనం చేకూర్చని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా మండల కేంద్రం కొనకనమిట్లలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు బుదవారం బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నెల ఒకటిన పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేస్తుందే తప్ప, రైతు కార్మికులకు ప్రయోజనము ఉండదని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.కొండయ్య, నాయకులు కే కోటేశ్వరరావులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, సిహెచ్ పెద్ద సిద్దయ్య, వెంకట కొండారెడ్డి, సీతారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌తో ఒరిగిందేమీలేదు

### రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు బడ్జెట్ ప్రతులు దగ్ధం

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని తూట్లు పొడిచేలా ఉందని, కార్మిక హక్కులను కాలరాసి మరింత బానిసలుగా మార్చేలా ఉందని, అన్ని వర్గాల ప్రజలను కు ఇది వ్యతిరేక బడ్జెట్ అని రైతు సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఎదుట బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న ప్రజా



వ్యతిరేక ఆర్థిక విధానాలను ఎండగట్టారు. కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకమైన బడ్జెట్ అన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర రాజశేఖర్, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్పన, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పుటూరు ప్రకాష్‌రావు, ఐద్వా నాయకురాలు కంకణాల రమాదేవి, ఏఐఎఫ్టియు న్యూ జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు చావలి సుధాకర్‌రావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆర్. మోహన్, సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు, రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కే ఎన్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జార్జి, సూపర్నెంట్ ఇంజనీర్ ఆవుల సుబ్రహ్మణ్యం, సామాజికవేత్త, కవి పిన్నికి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ, సిఐటియు, ఐ ఎఫ్ టి యు, ఏఐఎఫ్టియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణాలను రికవరీ చేసి మొండి బకాయిలను తగ్గించాలి





బల్లికురవ మేజర్‌న్యూస్: మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు స్త్రీ నిధి మేనేజర్ నాగ శంకర్, ఏపిఎం తూమాటి రాజారావు విఓఏ లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి రుణాల రికవరీపై సమావేశంలో వారు మాట్లాడుతూ స్త్రీ నిధి రుణాలను రికవరీ చేసి మొండి బకాయిలను తగ్గించాలని అన్నారు. లోకోస్ యాప్‌లో గ్రూప్స్ డేటా అప్డేషన్ మరియు వివో ప్రొఫైల్ అప్డేషన్ గురించి,బ్యాంకు లింకేజీ టార్గెట్ గ్రౌండ్ గురించి,మొబైల్ బుకింగ్ ప్రతి నెల 15వ తేదీ లోపు 100% కంప్లీట్ చేయుట గురించి,గ్రూప్స్ యొక్క గ్రేడింగ్ గురించి, గ్రూపు సమావేశాల గురించి,వివో బుక్స్ అప్డేషన్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ సి భాస్కర్, సీసీ రాయి పేరయ్య, ఎఫ్‌పిఓ ఫార్మర్‌మిత్ర డి అంజయ్య మండల సమైక్య అధ్యక్షులు రమాదేవి, ఎఫ్‌పిఓ అకౌంటెంట్ అంకిత, విఓఏలు పాల్గొన్నారు.

## మానసిక ఎదుగుదలకు క్రీడలు తోడ్పాటు

### తహసీల్దార్ శ్రావణ్‌కుమార్

దర్శి, మేజర్‌న్యూస్: చిన్న వయస్సు నుండే చదువు తోపాటు శారీరక మానసిక సామర్థ్యంలను పెంపొందించుకోవటానికి క్రీడలు తొడ్పాడ తయాని, పుట్ బాల్, భగవద్గిత చదవడం వలన మానసిక సామర్థ్యలు అభివృద్ధి చెందుతాయని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం స్పోర్ట్స్ డే కార్యక్రమంను నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు కూడా ఆసక్తి కరమైన పోటీలు నిర్వహించారు.పోటీలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ, ఎ.జి.ఎం అంజయ్య, ఆర్ఐ అనిల్, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు, ఇంచార్జ్ షహనాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మండలంలో 9 గ్రామాలకు ఆర్ఓ వాటర్ ప్లాంట్లు

- ఎంపీ మాగుంట నిధులతో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు
- ఒక్కొక్క ప్లాంట్‌కి నాలుగు నుంచి తొమ్మిది లక్షల వరకు ఖర్చు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతం అది యర్రగొండపాలెం నియోజకవర్గంలో పుల్లలచెరువు మండలం అభివృద్ధిలో మరి వెనుకబడిన మండలం. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తీవ్రమైన నీటి కొరత, ఫ్లోరైడ్ కాలుష్యం దృష్ట్యా, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తన పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి కోసం ఎంపీ నిధులను ఖర్చు చేయడం ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీటి సరఫరా అందించవచ్చని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగానే యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు చొరవతో పుల్లలచెరువు మండలంలో మొత్తం తొమ్మిది గ్రామాలలో మంచి నీటి ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటులో ఐటీసీ కంపెనీ వారు పనులు చేయడం ప్రాంభించారు. మండలంలో చాపలమడుగు, కవలకుంట్ల, తెల్లగట్ల, చౌటపాచర్ల, సిద్దెనపాలెం, వెంకట రెడ్డిపల్లె, సుద్దకురవ తండా, మల్లపాలెం గ్రామాల్లో ఒక్కొక్కటి ఆర్ఓ ప్లాంటు నాలుగు లక్షల నుంచి తొమ్మిది లక్షల వ్యాయంతో ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే కాంక్రీట్ పనులు జరిగాయి. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఏర్పాటు చేస్తున్న ఆర్ఓ ప్లాంట్లకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ధన్యవాదాలు తెలియచేశారు.

### శాఖ గ్రంథాలయానికి స్టీల్ ర్యాక్ వితరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని శాఖ గ్రంథాలయంలో విజ్ఞాన పుస్తకాలను, వార్తా పత్రికలను, మాస పత్రికలను, వివిధ రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అమర్చుటకు అవసరమైన స్టీల్ ర్యాక్‌ను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా యులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారికు బుధవారం అందజేశారు. దాత పిచ్చయ్య మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞానానికి ఆలయాలు. గ్రంథాలయాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు, నగర ప్రజలు వచ్చి సమయాన్ని సద్వి నియోగపరుచుకోని విజ్ఞానాన్ని పొందాలన్నారు. విద్యార్థులు సెలవు దినాలల్లో గ్రంధాలయముకు వచ్చి అనేక కొత్త విషయాలను శోధించి తెలుసుకునేందుకు చక్కటి విజ్ఞాన భాండాగారం గ్రంథాలయమన్నారుఈ కార్యక్రమంలో యశ్వంత్ ఎడ్యుకేష నల్ సొసైటీ అధ్యక్షురాలు తిరుపతమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు బీరం.రామిరెడ్డి, పీరయ్య, పాఠకులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ వలి సేవలు అభినందనీయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: హైదరాబాద్ వలి సేవలు అభినందనీయమని జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు.టీడీపీ పార్టీ నాయకులు ,సమాజ సేవకులు హైదరాబాద్ వలి జన్మదిన వేడుకలు యాక్షన్ టవర్స్ వద్ద ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు కేక్ కట్ చేసి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.మూగ జీవాలకు నీటి తొట్టెలు, పేద యానాధులకు దుప్పట్లు పంపిణీ,అన్నదానం,లంకకాల్వ కట్ట అగ్నిప్రమాద భాదితులకు దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ మొదలగు సేవా కార్యక్రమాలు చేసిన హైదరాబాద్ వలి సేవలు హర్షణీయమని జడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి కొనియాడి శుభాకాంక్షలు తెలియజేసారు.14 మంది పోలీసులకు హెల్మెట్ లు అందజేశారు.ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ పేద వారికి సేవ చేయడంలో ముందంజ లో ఉంటానని తెలియజేశారు.పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి ,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష ,కరిముల్లాఖాన్ ,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నిస్వార్థ సేవకులు పంతంగి జ్యోతియ్య



అద్దంకి, మేజర్‌న్యూస్: నిస్వార్థ సేవకులు పంతంగి జ్యోతియ్య అని ఆయన మరణం అద్దంకి పట్టణానికే కాదు సమాజానికే లోటని అలాంటి వారు మన మధ్య లేకున్నా ప్రజల మధ్యలో పేదల మదిలో నిత్యం బ్రతికే ఉంటారని ఎస్బిఐ రిటైర్ ఉద్యోగి దివాకర్ దత్తు అన్నారు. మంచితనానికి ఒక ఆకారం అంటూ ఉంటే అది జ్యోతియ్యలాంటి వారి రూపంలో ఉంటుందన్నారు. నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ దేశ రక్షణలో దేశానికి సహాయపడి తర్వాత కూడా సమాజంలో పేదవారికి ముఖ్యంగా అన్నమో రామచంద్ర అనే అనార్థులకు ఒక టైం అనేది లేకుండా వారికి ఆకలి తీర్చిన పర్యావరణ ప్రేమికుడు జ్యోతియ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), యు దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, మల్లాది శ్రీనివాసరావు, చుండూరు మురళి, సంధి రెడ్డి శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ భాష, కాటూరి వెంకట నరసయ్య, జ్యోతి రమేష్, మహమ్మద్ రఫీ, భువనేశ్వరి మొదలగువారు పాల్గొని నివాళులర్పించారు.

### కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపిన షేక్ టపా ఖాదర్ వలి మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిద్దలూరు నగర పంచాయతీ, ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిఓ ఎంఎస్ నెంబర్:19, ఈ నెల 4న పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ద్వారా నూతన నగరపంచాయితీలకు, మునిసిపాలిటీలకు 176 పోస్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం శుభపరిణామమని ఈ విషయమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణకి, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమోహన్‌కి మున్సిపల్ ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. జీవో 218లోని నియమ నిబంధనల ప్రకారం ఇంకను మంజూరు కావసిన యుడిఆర్ఐ (సీనియర్ అసిస్టెంట్ కేడర్) పోస్టులు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మంజూరు చేసి మున్సిపల్ ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున షేక్ టపా ఖాదర్ వలి ఉపాధ్యక్షుల వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.కోటేశ్వరమ్మ మహిళా కార్యదర్శి, కే.చెంచయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎం.మాల్యాద్రి జాయింట్ సెక్రెటరీ పాల్గొన్నారు.

## గొర్రెల మండీలో వసతులు పర్యవేక్షించిన తోడేటి గోపి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల ప్రారంభించిన గొర్రెలు,మేకలసంతలో గొర్రెల పెంపకందార్లకు కల్పిస్తున్న వసతులను బుధవారం ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సంత ఆవరణలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గొర్రెలు, మేకల పెంపకదారులతో మాట్లాడి సంతలో వసతులు క్రయవిక్రయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా తోడేటి గోపి మాట్లాడుతూ కనిగిరి గొర్రెల, మేకల మార్కెట్ యార్డు నందు ప్రతి బుధవారం కొనుగోలు అమ్మ కాలు నిర్వహిస్తారని జీవాల పెంపకందార్లకు అన్నివసతులు కల్పించినట్లు దళారులు లేకుండా రైతులు స్వచ్ఛందంగా వ్యాపారం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో తోడేటి గోపి, పశుసంవర్ధకశాఖ అధికారులు, వివిధ మండలాల గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అధికారులు సచివాలయ సిబ్బంది భాధ్యతగా పనిచేయాలని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి బి.చిరంజీవి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం అదే విధంగా సిఎస్ పురం 1, 2 సచివాలయాలను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో రిజిస్టర్లు తనిఖీ చేసి అధికారులు సమయపాలన పాటించి బాధ్యతగా విధులను నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా చూడాలని అన్నారు.అనంతరం సచివాలయం1, 2లను సందర్శించి రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా సచివాలయం-1లో ఆధార్ కేంద్రాన్ని సందర్శించి ఆధార్ నమోదు, పని విధానం గురించి ఆపరేటరును సిఇఓ అడిగి తెలుసుకుని అనంతరం సచివాలయంల రిజిస్టర్లు తనిఖీ చేసి ప్రజల ఫిర్యాదులు పరిష్కారం తీసుకున్న చర్యలు, తాగునీరు, శానిటేషన్ తదితర అంశాలపై విచారణ చేసి పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఇఓ చిరంజీవి వెంట ఎంపిడిఓ యం.రంగసుబ్బారాయుడు, మండల పరిషత్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఇటువంటి పరీక్షలు విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేవిధంగా ఈ పరీక్షలను నిర్వహించారు. పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పచ్చారు హరికృష్ణ ఈ పోటీ నిర్వహించడానికి దాతలు సహకారం కోరారు. స్పందించిన పాఠశాల పూర్వ విద్యార్థి నల్లూరి శ్రీకాంత్ 18 వేల రూపాయలు అందించగా ఈ పరీక్షలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో పాటు మండలంలోని ఆయా పాఠశాల విద్యార్థులు కూడా ఈ యొక్క పోటీ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులలో పోటీ తత్వం పెంచే ఉద్దేశంతో ఆంగ్ల ఉపాధ్యాయులు హరికృష్ణ చేస్తున్న కృషిని పాఠశాల హెచ్ఎం మోహన్రావు ప్రశంసించారు. అనంతరం ఈ పరీక్ష ఫలితాలను ప్రకటించారు. ఐలవరం జడ్పీ పాఠశాల విద్యార్థులు వాకా శృతిహాసిని, పంచుమర్తి కుసుమకుమారి, రాయన సాయి నాగశ్రీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి ప్రశంసాపత్రాలను, బహుమతులను అందుకున్నారు. కార్యక్రమంలో ఆయ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాలు జరగకుండా చూడాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: సమాజంలో బాల్య వివాహాల ద్వారా జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి వాటి నిర్మూలనకు కృషి చేయాలని ఏబీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి రవిచంద్ర కుమార్ సూచించారు.బుధవారం స్థానిక ఏ బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ గ్రామాలలో బాల్య వివాహం జరగకుండా ప్రజలను చైతన్య పరచడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.దాసు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ బంధువులకు తమ గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించి అలాంటివి జరగడం ద్వారా పుట్టబోయే పిల్లలు అనారో గ్యంతో బారినపడతారని ప్రజలకు తెలియ చేయాలని సూచించారు. ఈకార్యక్రమములో డాక్టర్ వి. రవీంద్ర, ఎం. భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

### క్లస్టర్ రీ ఆర్గనైజేషన్‌పై కసరత్తు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలో క్లస్టర్స్ పునర్నిర్మాణంపై స్థానిక ఎంఈవో కార్యాలయంలో సమాలోచనలు చేశారు ఈ సందర్భంగా బుధవారం ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఎంఈవో మాల్యాద్రి మాట్లాడుతూ జీఓ 117 రద్దు నేపథ్యంలో పాఠశాలలను శాటిలైట్ స్కూల్స్, ఫౌండేషనల్ స్కూల్స్, బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరి, హై స్కూల్స్‌గా మార్పు చేస్తున్నట్లు తెలిపారు. విషయాన్ని తల్లిదండ్రులకు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు వివరించి పాఠశాల వారీగా అభ్యంతరాలను, అంగీకారాలను తీసుకోవాలన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాల నాణ్యత, నిర్వహణ, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర వినియోగంపై ఆరా తీశారు. కార్యక్రమంలో క్లస్టర్ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు గని వెంకటేశ్వర్లు, పి.ఎన్ కాల్వ జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం శామ్యూల్, రాచర్ల ఎంఈఓలు కోటేశ్వరరావు, గిరిధర శర్మ తదితరులు పాల్గొన్నారు.

### 7న మండల సర్వసభ్య సమావేశం



ఉలవపాడు, మేజర్ న్యూస్: ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వాయల మస్తానమ్మ అధ్యక్షతన మం డల సర్వస భ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ యన్.విజయ బుధవారం తెలి పారు. ఈ సమావేశానికి మండల పరిధి లోని ప్రజా ప్రతినిధులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తప్పకుం డా హాజరు కావాల్సిందిగా ఆమె తెలిపారు.



## బుర్రాను కలసిన స్థానిక వైకాపా నాయకులు

కందుకూరు రూరల్, మేజర్ న్యూస్ : మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ను నియోజకవర్గంలోని పలువురు నాయకులు కలిశారు. వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలు అడిగి తెలుసుకుంటు నియోజకవర్గంలోని తాజా పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రఫీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



చీరాల, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారుల తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు ఖచ్చితంగా పాటించాలని ఈపురుపాలెం ఎస్ఐ అంబటి చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం ఈపురూపాలెం స్టేషను వద్ద వాహనదారులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ యువకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రభుత్వం ప్రజల రక్షణ కోసమే చట్టాలు రూపొందించిందని అన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల యార్లగడ్డ అన్నపూర్ణాంబ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రేమ హాస్పిటల్ అధినేత ప్రముఖ హృద్రోగ నిపుణులు ఐ.బాబూరావు విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌కు దారితీసే ధూమపానం, మద్యపానం, గుట్కా, ఖైని వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మురళి, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు సుభాషిణి, రూప, నళిని విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణమ్మకి అన్నా రాంబాబు ఘన నివాళి



మార్కాపురం, మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన అంగ నారాయణమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు నారాయణమ్మ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: డిఐఈఓ



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఇంటర్ ప్రయోగ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చెయ్యాలని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వి.ఎర్రయ్య అన్నారు. బుధవారం చీరాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగ పరీక్షల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారి ఏర్రయ్య మాట్లాడుతూ జిల్లాలో సైన్స్ సబ్జెక్టులకు జనరల్ సబ్జెక్ట్ లకు మొత్తం 49పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లాలో ఈ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలన్నారు. ఈ ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి పదవ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరుగుతాయని, ఇంటర్మీడియెట్ విద్యా కమిషనర్, బాపట్ల జిల్లా కలెక్టర్, ఈ పరీక్షలను నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. ఈ పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పరీక్ష నిర్వహణ అధికారులు శేషు కుమారి, ఎస్ స్నేహలత, సతీష్ కుమార్, సైన్స్ అధ్యాపకులు వారి విధులు నిర్వహిస్తారని అన్నారు.

# ‘భాష్యం’లో మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక రచ్చుమిట్ట సెంటర్లోని ‘భాష్యం’ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం కు విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో హ్యాపీ డెంటల్ హాస్పిటల్ ఒంగోలు, మోడరన్ కంటి హాస్పిటల్ ఒంగోలు వారి సునిశిత పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో మోడ్రన్ ఐ హాస్పిటల్ ఒంగోలు నుండి డా.వెంకటరమణారెడ్డి, డా. అర్చణ షాఫర్లు ఉచిత కంటి పరీక్షలు, హ్యాపీ డెంటల్ హాస్పిటల్ ఒంగోలు నుండి డా. హేమామాలిని ఉచిత దంత పరీక్షలు చేశారు. ఈ మెగా వైద్య శిబిరం భాష్యం ప్రకాశం జోనల్ ఇన్ ఛార్జ్ శ్రీ కృష్ణ గణేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మారుతున్న జీవన శైలికి అనుగుణంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ప్రోత్సాహకరంగా ఉంటాయని తెలియజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘన విజయం చేసినందుకుఅందరికీ భాష్యం మేనేజ్మెంట్ తరపు నుండి ప్రిన్సిపాల్ జయకృష్ణ, మరియు బ్రాంచ్ ఫాలో అప్ ఇంచార్జ్ ఆజాద్ తల్లిదండ్రులకి మోడరన్ ఐ హాస్పిటల్ ఆ మేనేజ్మెంట్‌కి హ్యాపీ డెంటల్ మేనేజ్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్డినో అప్లికేషన్‌పై మూడు రోజుల వర్క్‌షాప్



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు ఈఈఈ విద్యార్థులకు గత 3రోజులుగా నిర్వహిస్తున్న ఆర్డినో అప్లికేషన్స్‌పై వర్క్‌షాపు విజయవంతముగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.జగదీశ్‌బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్‌స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో కళాశాలలోని అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగ 2వ సంవత్సర విద్యార్థులకు మైక్రో కంట్రోలర్ ఆధారంగా తయారు చేసే బోర్డులపై వర్క్‌షాప్‌ను ఏపీఎస్ఎస్డిసి తాడేపల్లికు చెందిన ఉమామహేశ్వర రావు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈవర్క్ షాప్‌పై విద్యార్థులకు ఆర్డినోపై ఎల్డీఆర్, ఎల్ఎల్డి, అల్ట్రా సోనిక్, సర్వీస్ మోటర్, హోమ్ ఆటోమేషన్ వంటి పలు ప్రయోగాలు నిర్వహించడం జరిగిందని, ఇండస్ట్రీలకు అవసరమయ్యే సాఫ్ట్వేర్ అప్లికేషన్స్‌ను ఎలా ఉపయోగిస్తారు విద్యార్థులకు విపులంగా వివరించడం జరిగిందన్నారు. అనంతరం ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్విడి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆర్డినోపై పూర్తి అవగాహన పెంపొందించుకుంటే పరిశ్రమలలో సమర్ధవంతంగ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించవచ్చున్నారు. తద్వారా విద్యార్థులకు అవకాశాలు పెరుగుతాయని వారికి ఆధునిక పరిజ్ఞానంతో కొత్త సాఫ్ట్వేర్లను అభివృద్ధి చేయ వచ్చునన్నారు.

# దారిదోపిడీ కేసులో మూడేళ్ళు కఠిన కారాగార శిక్ష, జరిమానా

కనిగిరి, మేజర్‌న్యూస్: దారి దోపిడీ కేసులో ఇద్దరికి మూడేళ్లు కఠిన కారాగార శిక్ష, ఇరవై వేలు జరిమానా విధిస్తూ కనిగిరి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి కె.భరత్ చంద్ర బుధవారం తీర్పు వెల్లడించారు. వివరాలలోకి వెళితే వాయిదా పద్దతిలో దుప్పట్లు అమ్ముకొని జీవనం సాగించే మర్రిపూడి మండలం గార్లపేటకు చెందిన వృద్ధులు నామాల వెంకటస్వామి ఊరు ఊరు దుప్పట్లు అమ్ముకొని వచ్చిన స్వల్ప ఆదాయంను అవసరానికి ఉపయోగ పడతాయని కనిగిరి బ్యాంకులో జమ చేసుకున్నారు. ఇరువురు వృద్ధ దంపతులు కలసి 2022 సెప్టెంబర్ మూడో తారీఖున కనిగిరిలోని ఆంధ్ర బ్యాంక్‌లో రూ.3,50,000లు డ్రా చేసి నగదును టివిఎస్ మోటారు బైక్ ముందు సంచిలో పెట్టుకొని సాయంత్రం తమ స్వగ్రామమును బయలుదేరి వెళుతుండగా గార్లపేట రోడ్డు లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం దాటిన తర్వాత నిర్మానుష ప్రాంతంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మోటార్ బైక్‌పై వచ్చి వారి కళ్ళల్లో కారం కొట్టి వారిపై దాడి చేసి బ్యాంకులో డ్రా చేసిన రూ.3,50,000లు మొత్తాన్ని తీసుకొని ఉడాయించారు. వారు తేరుకొని కనిగిరి పోలీస్ స్టేషన్‌కు వచ్చి జరిగిన విషయమును ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు కేసు దర్యాప్తు చేసి హనుమంతునిపాడు మండలం సీతారామపురం గ్రామానికి చెందిన షేక్ సుభాని, షేక్ కరీముల్లాగా గుర్తించి అరెస్ట్ చేసి కనిగిరి కోర్టుకు హాజరుపరిచారు. అనంతరం రెండు సంవత్సరాలు విచారణ జరిపి ముద్దాయిలపై ఉన్న నేరం రుజువు అవడంతో బుధవారం కనిగిరి కోర్టులో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి కె.భరత్ చంద్ర ముద్దాయిలకు మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, ఇరవై వేలు జరిమాన విధించారు.



## సీఐ కార్యాలయ భవనాన్ని సందర్శించిన ఎస్పీ

పొదిలి, మేజర్‌న్యూస్: నూతన హంగులతో రూపుదిద్దుకుంటున్న పొదిలి సర్కిల్ కార్యాలయ నూతన భవన సముదాయాన్ని బుధవారం జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ సందర్శించి పనులను పరిశీలించారు. పనుల నాణ్యతను, ఫైనల్ టచింగ్‌గా చేయాల్సిన ఏర్పాట్ల గురించి వివరించారు. భవన పునర్నిర్మాణాన్ని, దగ్గరుండి మరమ్మతులు చేయించి అందంగా తీర్చిదిద్దిన పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, పొదిలి ఎస్ఐ వి.వేమన హెడ్ కానిస్టేబుల్ షేక్ అమీర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పాటిమీదపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అరవింద డయాబెటిస్ ఎండో క్రేన్ క్లినిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం హనుమంతరావు బాగ్స్, విద్యాసామాగ్రిని అందజేశారు. బుధవారం పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు పలు ఆరోగ్య సూత్రాలు, తగు జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా 70 మంది విద్యార్థులకు బ్యాగులు, విద్యా సామాగ్రి అందజేశారు. సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ హనుమంతరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.కె శిలార్, ఉపాధ్యాయులు ఎస్కే సంజీవి, వాకా కవిత, ఎం విజయలక్ష్మి, ఆయా ఏపీ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రంథాలయాన్ని గ్రంథాలయ జిల్లా కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మికంగా సందర్శించి రికార్డ్‌ను పరిశీలించారు. అనంతరం జిల్లా కార్యదర్శి గ్రంథపాలకులు సుబ్బారెడ్డికి పాఠకులను పెంచాలని, సెస్ బకాయిలు వసూలు చెయ్యాలని చెప్పారు. ఎంపీడీఓ, ఈపిఓ ఆర్డిని మండలంలోని అన్ని పంచాయితీల నుండి సెస్ రెట్లను పెంచాలని చెప్పారు. అనంతరం జిల్లా కార్యదర్శిని దొండేటి గురువారెడ్డి శాలువతో సత్కరించారు.

## నూతన మద్యం దుకాణాల కోసం దరఖాస్తు గడువు 8వరకు పొడిగింపు

పొదిలి, మేజర్‌న్యూస్: గీత కులాల వారు ప్రభుత్వ మద్యం దుకాణాల ఏర్పాటు కోసం ఈనెల 5 వ తేదీ వరకు గడువు ఉండగా ప్రస్తుతం దరఖాస్తు స్వీకరణ 8 తేదీ వరకు పెంచినట్లు పొదిలి ఎక్సైజ్ & ప్రొహిబిషన్ సీఐ టీ.అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని గీత కులాలవారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



# ఒక్కరోజు మేయర్

## డిప్యూటీ మేయర్ సూర్యనారాయణకు దక్కిన అవకాశం

## డిప్యూటీ మేయర్ హోదాలో మేయర్ సీటులో బుజ్జి

## హుందాగా, సజావుగా సాగిన కౌన్సిల్, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణకు అరుదైన అవకాశం దక్కింది. ఒక్కరోజు మేయర్ బాధ్యతలను చేపట్టారు. అరుదైన సంఘటన బుధవారం కౌన్సిల్‌లో చోటుచేసుకుంది. నగరపాలకసంస్థ మేయర్ గంగాడ సుజాత అనివార్యకారణాల వలన కౌన్సిల్ సమావేశానికి రాలేకపోయారు. దీంతో డిప్యూటీ మేయర్ హోదాలో ఉన్న వేమూరి సూర్యనారాయణ (బుజ్జి) మేయర్ పగ్గాలు చేపట్టి మేయర్ సీటులో ఆశీనులయ్యారు. కౌన్సిల్‌ను సజావుగా, హుందాగా నడిపించారు. దీంతో ఒక్కరోజు మేయర్ అంటూ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, బీఎన్ విజయకుమార్‌లు అభినందించారు. అదే విధంగా కార్పొరేటర్లు కూడా అభినందనలు తెలియజేశారు. ఈ అరుదైన అవకాశం దక్కడంపై వేమూరి హర్షం వ్యక్తం చేశారు.

# మంగమ్మ డిగ్రీ కళాశాలలో ఘనంగా గోపూజోత్సవం

**- ప్రత్యేక పూజల్లో కంది రవిశంకర్, బిజెపి నేతలు, ప్రముఖులు -**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని మంగమ్మ డిగ్రీ కళాశాలలో బుధవారం అష్టోత్తరశత గోపూజామతోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్వామీజీలు శ్రీశ్రీ విశ్వంభరా నందగిరి స్వామి, శ్రీశ్రీశ్రీ భైర వేద్యరస్వామి, శుభోదయం స్వామి, జనసేన నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్, బిజేపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు, బాపట్ల ఇన్‌చార్జ్ పివి కృష్ణరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్, మంగమ్మ కళాశ్వాల డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారావు, గోరంట్ల చినరామయ్య, ఈదర హరిబాబు, కుర్రా ప్రసాద్‌బాబులు పాల్గొన్నారు. 108 గోవులకు పూజను నిర్వహించారు. ఈ గోపూజ మహత్యాన్ని విశ్వమాతా సోషల్ సర్వీస్ ట్రస్ట్, వివేకానంద చారిటబుల్ ట్రస్ట్, కె.ఎన్.టి గౌతమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు కమ్మిశెట్టి లక్ష్మీ, వెంకటేశ్వరరెడ్డి, కె.





రంగారావులు ఈ పూజ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ సభలో విశ్వంబరానంద గిరి స్వామి మాట్లాడుతూ గోవు విశిష్టత, గోవు ఉత్పత్తులను గురించి వివరించారు. సనాతన ధర్మం విశిష్టతను కళాశాల ప్రిన్సిపల్ కె. రంగరావు తెలిపారు. విద్యార్థులు, మహిళా భక్తుల ప్రదర్శనలు కోలాటాలు, భజనలు, భరత నాట్యాలు సభను అలరించాయి. భక్తులకు మూడు ట్రస్ట్‌ల అధ్యక్షులు, సహచరులైన నరసింహాలు, భరణి, రామకృష్ణ, కృష్ణారెడ్డి, రాఘవరావుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

# కరవాది ఆసుపత్రిని సందర్శించిన డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు, ప్రభుత్వం వైద్యం ప్రజలకు చేరువ అయ్యేలా పని చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డా. టి. వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఒంగోలు పరిధిలోని కరవది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అమలు అవుతున్న అన్నీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించి వైద్యాధికారి, సిబ్బందికి తగు సూచనలు, ఆదేశాలు చేశారు. వైద్య సిబ్బంది అందరూ సమయ పాలన పాటించాలని సూచించారు. అలా చేయని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరిగిన ప్రసవాలు, కుటుంబ



నియంత్రణ ఆపరేషన్ వివరాలను యన్.టి.ఆర్. వైద్యసేవ యప్ నందు నందు చేయవల్సిందిగా ఆదేశించారు. వ్యాధి నిరోధిక టీకాల వివరాలను ఎప్పటికప్పుడు ఎం.సి.పి కార్డ్ నందు నమోదు చేసి అలాగే ఆర్‌సిహెచ్ పోర్టల్ నందు విధిగా అప్లోడ్ చేయవల్సిందిగా కోరారు. గర్భిణీ స్త్రీలకూ, శిశువులకు అందించాల్సిన సేవలు అందించవలసిన సేవలు వయసుని బట్టి సకాలంలో అందేలా చూడాలి, లేదంటే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్య సిబ్బందిని డిఎంహెచ్‌వో హెచ్చరించారు.









# నీటి వనరుల సంరక్షణ మనందరి బాధ్యత

**మొదటి పేజీ తరువాయి**

స్థానికులను ఉద్దేశించి అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండేళ్ల నుంచి ఈ పంచాయతీలో నీటి సంరక్షణ కోసం వాటర్ షెడ్ పథకం కింద పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన విజన్ డాక్యుమెంట్లలో కూడా నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చాయన్నారు. పంటల సాగుకు, పేదరిక నిర్మూలనకు, తలసరి ఆదాయం పెంపునకు నీటి సంరక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ బాధ్యత మన అందరి పైనా ఉందన్నారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని జిల్లావ్యాప్తంగా నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.








### పశ్చిమ ప్రాంతానికి వాటర్ షెడ్ పథకం వరం: ఎమ్మెల్యే ఉగ్ర

శాసనసభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ క్షామపీడిత ప్రాంతానికి, ముఖ్యంగా మన పశ్చిమ ప్రాంతానికి వాటర్ షెడ్ పథకం అనేది ఒక వరం అని వ్యాఖ్యానించారు. నీటి వనరులను జాగ్రత్తగా కాపాడుకుంటే మన ప్రాంతం నుంచి వలసలను నివారించవచ్చని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి మన ఇంటిలో ఉన్న చెట్లను వాస్తు పేరుతో నరికించి వేయటం సరికాదని చెప్పారు. చెట్టును నరికించడం అంటే మన బిడ్డను కోల్పోవడమేనని ఆయన వ్యాఖ్యానించారు. మూఢ నమ్మకాలను విడనాడి శాస్త్రీయ దృక్పథంతో చెట్లను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఇంట్లో వినియోగించిన నీటిని రోడ్లమీదకి వదలకుండా మన స్థలంలోనే ఇంకిపోయేలా ఇంకుడు గుంటలను తవ్వుకోవాలని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం చేస్తుందన్నారు.

### నీటి సంరక్షణ మనందరి బాధ్యత: డిప్యూటీ కమిషనర్ సాగర్‌కుమార్

వాటర్ షెడ్ డిప్యూటీ కమిషనర్ సాగర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నీటి బిందువును పొదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నీటి సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా దృష్టి సారించినట్లు చెప్పారు. స్పెషల్ విజిలెన్స్ ఆఫీసర్ భవానీ హర్ష మాట్లాడుతూ జల వనరులను కాపాడుకుంటూ భూగర్భ నీటిమట్టం పెంపుపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ రాబోయే తరాలకు నీటి సమస్య తలెత్తకుండా బాధ్యతగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటామని, నీటి వనరులను కాపాడుకుంటామని ఈ సందర్భంగా స్థానికులతో అతిథులు ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన యాత్రకు జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. నీటి సంరక్షణపై విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి ప్రశంసాపత్రాలను అందించారు. డ్వామా ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై నిర్వహించిన నాటక ప్రదర్శన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ అడిషనల్ పి.డి. వందర్ మ్యాన్, ఏ.పి.డి. చంద్రశేఖర్‌రెడ్డి, మర్రిపూడి డబ్ల్యూ.సి.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేష్ కుమార్, తహసిల్దార్ ఉషా, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోండి



రేపల్లే మేజర్ న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ అధికారులు సూచనల మేరకు మినుము, జొన్న, పెసర, తదితర పంటలకు అవసరమైన మేరకు ఎరువులు వాడటం, రసాయనక మందులు పిచికారి చేయటం తద్వారా రైతులు అధిక దిగుబడి పొందాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ బాబు తెలిపారు. బుధ వారం రేపల్లె మండలం గుడి కాయ లంక గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విజయ్ బాబు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించాలని తద్వారా కుటుంబాలు ఆర్థికంగా విజయం సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్ర మంలో అభ్యుదయ రైతులు, ఏ ఏ లు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో సమగ్ర ఎరువుల యాజమాన్యం చేపట్టాలి




అద్దంకి , మేజర్న్యూస్: మొక్కజొన్న లో సమగ్ర ఎరు వుల యాజమాన్యం చేపట్టాలని మండల వ్యవసాయా ధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. కొటికలపూడి మరియు కుంకుపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ లో సాగు చేసిన మొక్కజొన్న పంటలో రెండో దఫా ఎరువులు వేసేటప్పుడు పొటాష్ ఎకరాకు 25 కేజీల చొప్పున వేయాలని దీని ద్వారా గింజ బరువు మరియు నాణ్యత పెరుగు తుందని తెలిపారు. ప్రతి రైతు తమ వివరాలు సమర్పించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ కోసం గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఉద్యాన అధికారి ఎస్ దీప్తి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మి తులసి, చప్పిడి హనుమంతరావు, గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు గొబ్బూరుతో ఉచిత కంటి పరీక్షలు

పెద్దారవీడు, మేజర్న్యూస్: ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ మార్కాపురం వైద్యశాల సిబ్బందిచే మండ లంలోని గొబ్బూరు గ్రామంలోని గ్రామ సచివలయం నందు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడును కనుక కంటికి సంబంధించి సమస్యలు ఉన్నవారు అం దరూ వచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేయించు కోవల సినదిగా కోరుతున్నాము. శుక్లం, పొరలు ఉన్నవారికి ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ వారు ఉచితంగా ఆపరేషన్లు చేయించబడును. ఈ అవకాశాన్ని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవలసిందిగా వైద్యశాల సిబ్బంది ప్రకటనలో తెలిపారు.

## జిపిడిసి, ఎంపిడిసి ప్రణాళికలపై శిక్షణ



జరుగుమల్లి, మేజర్న్యూస్: 2025-2026 ఆర్థిక సం వత్సరం సంబంధించి గ్రామపంచాయతీలో అభివృద్ధి ప్రణాళికలు అన్ని శాఖల అధికారులతో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్ర మం నిర్వహించినట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పే ర్కొ న్నారు. ఈ శిక్షణలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళి కపై వాటిని ఏ విధంగా అభివృద్ధిలో చేయాలో అనే అం శాలపై ఈ శిక్షణలో ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో పే ర్కొన్నారు. ఈ శిక్షణలో పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా, జగనన్నకు తోడుగా నిలుద్దాం



మద్దిపాడు, మేజర్న్యూస్: నియోజకవర్గ నాయకులు అందరూ కార్యకర్తలకు అండగా, జగనన్నకు తోడుగా నిలుద్దామని సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి మెరుగు నాగార్జున అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసం గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పనిచేసిన వారందరికీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. జగనన్న మార్చి నెల నుండి నియోజకవర్గాల వారీగా తిరగడానికి సమాయత్తమవుతున్నారని ఆ క్రమంలోనే సంతనూతలపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేసే విధంగా మండల స్థాయి నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులు, ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. నేరుగా ఎన్నికలలో గెలవలేని కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా దొడ్డి దారిన తమ వారిని కూర్చోబెట్టుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసిందని ఆయన విమర్శించారు. అనంతరం పార్టీ పదవులు పొందిన వారందరినీ ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఆయన వెంట నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, దుంపా చెంచిరెడ్డి, శ్రీమన్నారాయణ, చీమకుర్తి టౌన్ పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి శేఖర్ రెడ్డి, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఇనగంటి పిచ్చిరెడ్డి, నల్లమలపు కృష్ణారెడ్డి, పోలినేనీ కోటేశ్వరరావు, దుంప ఎల్లమందరెడ్డి, మోరబోయిన సంజీవరావు, వాక కోటిరెడ్డి, కంచర్ల సుధాకర్, అబ్బూరి శంకర్రావు, ఓబుల్ రెడ్డి, బెజవాడ రాము, బొడ్డపాటి హరిబాబు, మహిళా నాయకులు నారా విజయలక్ష్మి, మన్నం సంధ్య, కాకర్లపూడి రజిని, భారతి, జయమ్మ, సర్పంచ్ మల్లీశ్వరి బొమ్మల రామాంజనేయులు, ప్రసన్నకుమార్, కో ఆప్షన్ నెంబర్ మూస, బొమ్మల దేవదాసు, విల్సన్, మండల బాలచంద్రమౌళి, వెంకటాద్రి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విద్యుత్ సేవలు ప్రారంభం



అద్దంకి, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర( 9552300009) పౌర సేవలలో భాగంగా విద్యుత్ సేవలు కూడా పొందుపరచడం జరిగింది. ఈ సేవలను వినియోగించ తలచిన వారు వాట్సాప్ ద్వారా ఈ నెంబర్ నీ అనుసంధానం చేసుకు న్నట్లయితే సేవలను పొందవచ్చని విద్యుత్ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుల నెలసరి బిల్లులు వాటి వివరాలు, విని యోగదారుని యొక్క ఫిర్యాదులు మరియు వాటి స్థితి గతులు, వాటి సంబందించిన ఫీడ్ బ్యాక్ ని కూడా తెలుసు కునేలా సేవలను జతపరచడం జరిగిందన్నారు. అదనపు లోడుకు సంబంధించిన ప్రతిపాదనలు మరియు వాటి వివరములు, పేరు/అడ్రస్ మార్పిడి వివరములు, నూతన విద్యుత్ కనెక్షన్ల కొరకు సంబంధించిన ప్రతిపాదనలు, డిపార్ట్మెంట్ కు చెల్లించవలసిన డిపాజిట్ వివరములు అందుబాటులో ఉంచడం జరిగినదన్నారు. అద్దంకి విద్యుత్ డివిజన్ నుండి వాట్సాప్ సందేశమును నేరుగా దరఖాస్తుదారులకి చేరే విధంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల నమోదు చేసుకున్న ఐదుగురు దరఖాస్తుదారులకు వాట్సాప్ ద్వారా సందేశం పంపించడం తోపాటు కార్యాలయం నందు వారికి పత్రాలు అందజేశారు.

# ప్రోటోకాల్ నిబంధనలు పాటించని అధికారులపై ఫిర్యాదు



భట్టిప్రోలు, మేజర్న్యూస్: ప్రభుత్వ పథకాలకు సంబం ధించి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలకు సంబంధించిన వివరాలను స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియపరచ కుండా ప్రొ టోకాల్ పాటించని అధికారులపై జిల్లా ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేస్తామని మండల పరిషత్ అధ్యక్షు రాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు అన్నారు. మంగళవారం స్థానిక ఎండిఓ కార్యాలయ సమావేశాలలో జరిగిన సర్వసభ్య సమావేశానికి మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటరమణ అధ్యక్షత వహించారు.ఎంపీపీ మాట్లాడు తూ ఇటీవల జరిగిన ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవాలకు ఆయా గ్రామ ఎంపిటీసీలకు సర్పంచులకు విషయాలు తెలియటం లేదని,ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వేగంగా వెళ్లే విధంగా ప్రజాప్రతినిధులే సహకరిస్తారని,ఆ విషయం అధికారులు గ్రహించాలని ఆమె పేర్కొన్నారు.ఇక మీదట ఇటువంటి పొరపాట్లు జరిగితే ఉపేక్షించే లేదని ఆమె పేర్కొన్నారు.డ్వాక్రా రుణాలు రాజకీయ నాయకులు చెపితే గాని ఇవ్వరా అని ఏపిఎం శ్రీమన్నారాయణను ఆమె ప్రశ్నించారు. అటువంటిది ఏమీ ఉండదని డ్వాక్రా సంఘాల సభ్యులు తీర్మానం చేసిన మేదటనే వారికి రుణాలు అందించడం జరుగుతుందని శ్రీమన్నారాయణ తెలిపారు.ఈ సమావేశానికి అనేకమంది అధికారులు గైరహాజర్ కావడంపై సభ తీవ్రంగా పరిగణించింది. ముందుగా పాల్గొన్న అధికారులు వారికి సంబంధించిన విషయాలను సభ ముందు ఉంచారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ,మండల వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చయ్య శాస్త్రి మల్లోలు ఉషారాణి, సూపరిండెండెంట్ జలజ,పలువురు ఎంపీటీసీలు గ్రామ సర్పంచ్ లు కార్యదర్శులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి: సిఐటియు



గిద్దలూరు, మేజర్న్యూస్: సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చి కార్మిక హక్కులను హరించే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి పట్టణంలో ర్యాలీ చేసి అనంతరం ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం మూడవసారి అధికా రంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కొండగా అమలు చేసేందుకు బాగుంటు ందని అన్నారు. కార్మికుల త్యాగాల పోరాట ఫలితమే 29 కార్మిక చట్టాలను పోరాటం ద్వారా సాధించుకున్నారని బిజెపి అధికార బలంతో కార్మిక చట్టాలను సవరణ చేయడానికి యావత్ భారతదేశం వ్యతిరేకిస్తుందని అన్నారు. ఎన్నికల కంటే ముందు టిడిపి కోటమీ ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగులకు అనేక రకాల హామీలు ఇచ్చిందని ఎనిమిది నెలల సమయం గడిచిన ఎప్పటికీ ఏ ఒక్క కార్మికుడి ప్రధా నమైన డిమాండ్స్ పరిష్కారం కాలేదని అన్నారు. కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే రాబోయే రోజులలో యా వత్ భారత్ కార్మిక వర్గం సమ్మెకు సిద్ధమవుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.నర్సిం హులు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ, వివి మున్నా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగయ్య, ఎం.మురళి, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ వై.రాధ, స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయ కులు జి.ఆనందరావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.విశ్రాంతమ్మ, ఆర్పి యూనియన్ నాయకులు పి.సాయి లక్ష్మి, డి.రూతమ్మ, మధ్యాహ్న భోజనం కార్మిక సం ఘం నాయకులు ఏ.కుమారి, టి.నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో 'పొలం పిలుస్తుంది'



ఉలవపాడు, మేజర్న్యూస్: మండలం లోని ఆత్మకూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయా ధికారిణి బి.తిరుమల జ్యోతి ఆధ్వర్యం లో బుధవారం జరిగింది. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ వరి రైతులు మెడ విరుపు తెల్ల కంకి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలి పారు. పెసరలో మాడు తెగులు, లద్దె పురుగు నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ సహాయకులు షరీపుద్దీన్ పాల్గొన్నారు.

## కన్వర్షన్ భూములను పరిశీలించిన ఆర్డీవో ప్రసన్నలక్ష్మి



జరుగమల్లి, మేజర్న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట జరుగుమల్లి కామేపల్లి గ్రామాల్లో ఉన్న కన్వర్షన్ భూములను ఒంగోలు ఆర్డీవో ప్రసన్న లక్ష్మి బుధవారం పరిశీలించారు. వ్యవసాయ భూముల్లో వచ్చిన అర్జీలను విచారణ చేపట్టడం ద్వారా కన్వర్షన్ సంబంధించి వివరాలు సేకరించినట్టు ఆర్డిఓ పేర్కొన్నారు. వీరి వెంట మండల సర్వేలు వై.బాబురావు మాల్యాద్రి విఆర్ఓ బి.శ్రీను చైతన్యతో పాటు జరుగుమల్లిలో ఉన్న మున్నంగి సీఫుడ్స్ను పరిశీలించినట్లు సమాచారం.

## ప్రతి పంచాయతీలలో ఉపాధి పనులు ప్రారంభించాలి

**- ఎంపీడీవో సురేష్‌బాబు**



సంతనూతలపాడు, మేజర్న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం ఎంపీడీవో సురేష్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగి పనికి వస్తామన్న అన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందిని ఎంపీడీవో ఆదేశించారు. మండలంలోని అన్ని పంచాయతీలు ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని దానికి సంబంధించి పనులను గుర్తించి ఎస్టిమేట్స్ రెడీ చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో ఉపాధి హామీ కూలీలకు ప్రతిరోజు పని కల్పించాలని ఇందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకో వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వాసంతి, ఈసిటిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అరివేముల, ఉప్పలపాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంటలు వేసిన రైతులు తెగుళ్ల నివారణకు పంటల అధిక దిగుబడి సాధించడానికి జాగ్రత్తలు తీసుకుని పంటలపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని మండలంలోని అరివేముల, ఉప్పలపాడు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సిబ్బంది రైతులతో కలిసి వరి, కంది, జొన్న పంటలను పరిశీలించారు. అనంతరం అధికదిగుబడికి తెగుళ్ల నివారణకు రైతులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించి పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంటనమోదు చేయించుకోవాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎఇఓ శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది శ్రీకాంత్, వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు 3శాతం రాయితీ వర్తింప చేయాలి

**- తెలుగు రైతు నాయకులు రావి ఉమామహేశ్వరరావు**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రాథమిక సహకారం పరపతి సంఘం వ్యవసాయ రుణాలపై వడ్డీ రాయితీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తెలుగు రైతు సంఘం నాయకులు రావి ఉమామహేశ్వరరావు మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖామంత్రి కింజరపు అచ్చం నాయుడుకు బుధవారం వినతిపత్రం అందించారు. గతంలో వ్యవసాయ రుణం సహకార పరపతి సంఘం ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు మూడు శాతం వడ్డీ రాయితి చెల్లించే సమయంలో సకాలంలో రుణం ,వారికి మూడు శాతం రాయితీ తీసి మిగతా సొమ్ము వసూలు చేసేవారని తెలిపారు. 2019 నుండి రైతులకు వడ్డీ విడుదల చేయలేదు అందువల్ల రుణాలు తీసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం 2024 జూన్లో వడ్డీ రైతులకు మాఫీ చేయాలని కోరారు. సహకార సంఘంలో వడ్డీని జీరో వడ్డీగా వర్తింప చేయాలని తెలుగు రైతు నాయకులు రావి ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం పొంచి ఉన్న ప్రమాదం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెం ప్రధాన రహదారి మాజీ ఎమ్మెల్యే ఇంటి సమీపంలో ప్రధాన రహదారిపై త్రాగునీటి పైపు లైన్ లీక్ కావడంతో పంచాయతీ సిబ్బంది వారం రోజుల క్రితం రహదారికి (గుంట) గండి కొట్టి గుంటను పూడ్చి వేయకుండా వదిలేశారు ఆ రహదారిపై ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని దిన దిన గండంగా రాకపోకలు కొనసాగిస్తున్నారు ఆదమరిస్తే ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉంది అని సమీపంలో ఉన్న స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సిబ్బంది స్పందించి మరమ్మత్తులు పూర్తి చేసి గుంత పూడ్చి వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగుటకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## కల్లుగీత మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు పొడగింపు

బాపట్ల, మేజర్‌న్యూస్: కల్లుగీత కులముల వారికి సంబంధించి బాపట్ల జిల్లాలో కేటాయించిన (12) మద్యం షాపులకు గాను ధరఖాస్తులు సమర్పించుటకు గడువు ను తేది.08.02.2025 సాయంత్రం 05.00 వరకు పొడిగించారు. తేది.10.02.2025 న బాపట్ల జిల్లా కలెక్టర్ ద్వార ప్రజా సమస్య పరిష్కార వేదిక సమావేశ మందిరం నందు బాపట్ల జిల్లా మద్యం షాపులకు డ్రా నిర్వహించ బడును. కావున ధరఖాస్తుదారులు హాజరవ్వాలని కోరా రు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం ప్రకాశం జిల్లా అధికారి బాపట్ల జిల్లా సహాయ అధికారి కే విజయ ఒక ప్రకటనలో తెలిపారు.

# కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకించండి



రేపల్లె, మేజర్‌న్యూస్: కార్మిక హక్కులను హరించే కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని బాపట్ల జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ మంజు దార్, జిల్లా అధ్యక్షులు చిక్కాల మణి లాల్ కోరారు. బుధవారం రేపల్లె బస్ స్టాండ్ సెంటర్ లో కార్మికులుకు నష్టంచేస్తు కేంద్రప్రభుత్వ తీసుకువచ్చినా లేబర్ కోడ్స్ దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి,కార్మికులకు ప్రమాద భరితమైన 4 లేబర్ కోడ్స్ ను అమలుచేసే దానికోసం 2019లో వేతనాలు కోడ్,2020లో పారిశ్రామిక సంబంధాలు కోడ్,సామాజిక భద్రత కోడ్ , వృత్తిభద్రత ఆరోగ్యం నేచర్ అఫ్ వర్క్ కోడ్ తీసుకొచ్చింది,కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించిన కార్మిక హక్కులు కాలు రాసే దానికోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ ని అమలు చేయాలని,కార్పొరేట్ సంస్థలకి ఊడిగం చేయటం కోసం ఈ లేబర్ కోడ్స్ ని అమలుచేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం కార్మికుల హక్కులను కాలరాయడం తప్ప మరొకటికాదని సిఐటియు తీవ్రంగా అభ్యంతర వ్యక్తంచేస్తుంది.స్వాతంత్రం పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న కార్మికుల కనీసహక్కులను కాలరాస్తూ కార్మికుల్ని కట్టుబానిసలుగా కార్పొరేట్లకు అందలం ఎక్కించేందుకు కార్మికులను పనిదోపిడీని మరింత తీవ్రతరం చేసేందుకు ఈ లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని,కొత్త యూనియన్ల రిజిస్ట్రేషన్ లను 45రోజుల్లో పూర్తి చేయాలన్న నిబంధనలను నిలుపుదల చేయటం సామ్సంగ్ కార్మికులు తమిళనాడులో భారీపోరాటం చేసి విజయం సాధించారు, కార్మికులను ఈ కోడ్స్ ని అడ్డుపెట్టుకొని హైయర్ ఫైర్ పద్ధతులో ఇష్టం వచ్చినట్లు తొలగించడం ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్తో నోటీసు ఇవ్వకుండా బెనిఫిట్స్ ఇవ్వకుండా తొలగించడం,వందమంది పైన కార్మికుల పనిచేస్తున్న కంపెనీల లే ఆఫ్ లాక్ అవుట్ ప్రకటించాలన్న మూసివేయాలన్న ప్రభుత్వ అనుమతి లేకుండా 300 పైగా ఉంటేనే తప్ప ప్రభుత్వం అనుమతి లేదని నిబంధన 90శాతం మంది కార్మికుల బ్రతుకులు చీకటమయంలోకి నెట్టే పరిస్థితి బిజెపి ప్రభుత్వం ఈ కోర్సులో పొందుపరచడం మరో దుర్మార్గమైన చర్య అన్నారు. లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల ప్రాణాలకే భద్రత లేకుండా పోవడంతో పాటు పిఎఫ్,ఈఎస్ఐ, బోనస్ కనీస వేతనాలు అమలు లాంటి ప్రాథమిక చట్టాల అమలు అధోగతి అయ్యే పరిస్థితి కార్మికుల హక్కులు కాలరాసే ఏ ప్రభుత్వమైనా తగిన మూల్యం చెల్లించుకుంటున్నాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.కృష్ణకుమారి,కే. రత్నకుమారి, వై.మేరీమణి,డి.ప్రభాకర్,బి. సురేష్, డి.శ్రీనివాస రావు,యు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారానే రైతన్నలకు మేలు



కొమరోలు, మేజర్‌న్యూస్: ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ప్రతి రైతన్నకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి రాజశ్రీ బుధవారం కొమరోలు గ్రామపంచాయతీలోని గోపానిపల్లె, సర్వేరెడ్డి పల్లె గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన రైతులను గుర్తించడం ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల నష్టపరిహారం, పంటలకు రాయితీపై సబ్సిడీతో రుణాలు, పంటల బీమా, రాయితీపై వ్యవసాయ పనిముట్లు ఇలా ఎన్నో రకాల మేలు రైతులకు జరుగుతుందని, అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ అనే ఒక ఐడిని వ్యవసాయ సహాయకులు ,ఉద్యానవన సహాయకుల ద్వారా చేపట్టడం జరిగిందని తెలియజేశారు. దీనికి అర్హత వ్యవసాయ కూలీలు కౌలు రైతులు, వ్యవసాయ రైతులు, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించే వాళ్లకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, కావున వ్యవసాయ రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, మొబైల్ నెంబర్తో ఆయా సచివాలయాల పరిధిలోని వ్యవసాయ సహాయకుల వద్దకు తీసుకువెళ్లి నమోదు చేసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధిని పొందాలని సూచించారు. అనంతరం స్థానికంగా ఉన్న రైతుల పొలాలను పరిశీలించి కందిలో ఉన్న చీడపీడలను గుర్తించి వాటికి చేపట్టాల్సిన నివారణ చర్యలు గురించి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు నాన్సీ, శివరాం, రైతులు పాల్గొన్నారు.

# స్టీలు బల్లలు, మెస్సు కలిగిన తరగతి గది ప్రారంభోత్సవం





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఏవివి ఉన్నత పాఠశాల తరగతి గదికి స్టీలు బల్లలు, మెస్సు బహుకరించిన పూర్వ విద్యార్థి జీ ప్రకాష్ సాఫ్ట్వేర్ ఉద్యోగి, ప్రస్తుత ఏవివి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కే కళ్యాణి, ఐ శ్రీనివాసరావు లను అభినందించిన పాఠశాల యాజమాన్య కమిటీ. బాపట్ల పట్టణం శివాలయం రోడ్ ఏవివి ఉన్నత పాఠశాల నూతన స్టీలు బల్లలు, మెస్ తరగతి గదిని ప్రారంభించారు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విరామ ప్రిన్సిపాల్ డబ్ల్యు గోపాలకృష్ణమూర్తి. అనంతరం దాత జి ప్రకాష్ తల్లిదండ్రులు రిటైర్డ్ కెమిస్ట్రీ లెక్చరర్ జి వి సుబ్రహ్మణ్యం సరస్వతి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత జీవి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గుడికి బడికి ఇచ్చే ప్రాధాన్యతలో మొదటి ప్రాధాన్యత బడికి ఇవ్వాలని అన్నారు. తల్లిదండ్రు లను గురువులను జీవితాంతం గుర్తుంచుకో వాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశా ల యాజమాన్య కమిటీ ముఖ్య అతిథి రిటైర్డ్ ప్రిన్సిపల్ గోపాల కృష్ణ మూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై సత్యవతి, యాజమాన్య కమిటీ ప్రెసిడెంట్ కే గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ బి హరినాథ్ మురళి, కరస్పాండెంట్ పి రఘురాం, జాయింట్ సెక్రెటరీ ఎస్ మురళీధర్, కమిటీ సభ్యులు టి సుబ్బారావు, దీక్షితు లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రపాడు, పల్లమల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలంలోని చంద్రపాడు , పల్లామల్లి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి. వి. భాస్కర్ మాట్లాడుతూ ప్రతి మంగళ , బుధవారాలలో రోజూ కు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకొంటే కలిగే ప్రయోజనాలు పొగాకు, నిమ్మ మరియు మిరప పంటల్లో తీసుకోవాలసిన సస్యరక్షణ పద్దతులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాకాదికారి డి. సంధ్య మాట్లాడుతూ మిరప తోటలలో తామర పురుగు,తెల్ల దోమ అధికంగా గమనించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు , మరియు రైతులు పాల్గొన్నారు.

## కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో పొలం పిలుస్తుంది



పొదిలి, మేజరన్యూస్: మండలంలోని కొండాయపాలెం, మూగచింతల గ్రామాలలో బుధవారం వ్యవసాయ అధికారి ఫేక్ జైనులాబ్దిన్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు.రైతులు అందరూ తప్పనిసరిగా రబీలో వేసినటువంటి పంటలు పొగాకు, బొబ్బర,మిరప మిగిలనటువంటి పంటలను పంట నమోదు చేయించుకోవాలని, ఆలా చేయించుకున్న వాటికి తప్పని సరిగా ఇకేవైసీచేయించుకోవాలని సూచించారు .కందిలో కాయ ఈగ ఆశించినప్పుడు జరిగే నష్టాలు, నివారణ చర్యల గురించి వివరించారు. కంది గింజ గట్టి పడే దశలో డైమిథోయెట్ 2ఎం ఎల్ లేదా ప్రొఫెనోఫాస్ 2 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు.ఖరీఫ్ లో కంది పంట నమోదు చేయించుకున్న రైతులు కంది కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. ఉద్యానవన విస్తరణ అధికారి బి.ధనలక్ష్మి మాట్లాడుతూ మిరప కాయ కోత అనంతరం యాజ మాన్య పద్ధతులు గురించి తెలియజే శారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో నిరసన ర్యాలీ

చీమకుర్తి, మేజరన్యూస్: కార్పొరేట్ కంపెనీలు అనుకూలమైన కేంద్ర బడ్జెట్ వ్యతిరేకించండి, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కార్మిక, రైతు ప్రజా సంక్షేమానికి బడ్జెట్లో నిధులు పెంచాలని కార్మిక, రైతు,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం పంగులూరు కృష్ణయ్య భవనం నుండి బస్టాండ్ సెంటర్ వరకు జరిగింది, ఇక్కడ జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కే చిన్నపరెడ్డి అధ్యక్షత వహించారు సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు మండల కార్యదర్శి పల్లా పల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైందని ప్రజా సంక్షేమానికి నిధులు కోతపెట్టారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు లక్ష్మీనారాయణ, కనకరాజు, పుల్లయ్య, బి ఆంజనేయులు,పద్మ కోటేశ్వరరావు, ఏడుకొండలు వాలేశ్వరరావు రైతు సంఘం నాయ కులు కొల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

